`సమన్వయసరస్వతి', `వాగ్దేవీవరపుత్ర' బ్రహ్మశ్రీ డాక్టరు సామవేదం షణ్ముఖశర్మగారిచే

**శ్రీవిష్ణురూపాయ నమశ్శివాయ** ప్రవచనం సందర్భంగా ఒసగబడిన యజ్ఞప్రసాదమ్

హరిహరాష్టోత్తర శతనామస్తోత్రమ్

| | |
|---|---|
| గోవిందమాధవ ముకున్ద హరే మురారే<br>శంభో శివేశ శశిశేఖర శూలపాణే<br>దామోదరాచ్యుత జనార్దన వాసుదేవ<br>త్యాజ్యా భటా య ఇతి సంతత మామనంతి -1 | సర్వేశ్వర త్రిపురసూదన దేవదేవ<br>బ్రహ్మణ్యదేవ గరుడధ్వజ శంఖపాణే<br>త్ర్యక్షోరగాభరణ బాలమృగాంకమౌళే<br>త్యాజ్యా భటా య ఇతి సంతత మామనంతి -6 |
| గంగాధరాంధకరిపో హర నీలకంఠ<br>వైకుంఠ కైటభరిపో కమఠాబ్జపాణే<br>భూతేశ ఖండపరశో మృడ చండికేశ<br>త్యాజ్యా భటా య ఇతి సంతత మామనంతి -2 | శ్రీరామ రాఘువ రమేశ్వర రావణారే<br>భూతేశ మన్మథరిపో ప్రమథాధినాథ<br>చాణూరమర్దన హృషీకపతే మురారే<br>త్యాజ్యా భటా య ఇతి సంతత మామనంతి -7 |
| విష్ణో నృసింహ మధుసూదన చక్రపాణే<br>గౌరీపతే గిరిశ శంకరచంద్రచూడ<br>నారాయణాసురబర్హణ శార్ఙ్గపాణే<br>త్యాజ్యా భటా య ఇతి సంతత మామనంతి -3 | శూలిన్ గిరీశ రజనీకళావతంస<br>కంసప్రణాశన సనాతన కేశినాశ<br>భర్గ త్రినేత్ర భవభూతపతే పురారే<br>త్యాజ్యా భటా య ఇతి సంతత మామనంతి -8 |
| మృత్యుంజయోగ్ర విషమేక్షణ కామశత్రో<br>శ్రీకాంత పీతవసనాంబుదనీల శౌరే<br>ఈశాన కృత్తివసన త్రిదశైకనాథ<br>త్యాజ్యా భటా య ఇతి సంతత మామనంతి -4 | గోపీపతే యదుపతే వసుదేవసూనో<br>కర్పూరగౌర వృషభధ్వజ ఫాలనేత్ర<br>గోవర్ధనోద్ధరణ ధర్మధురీణగోప<br>త్యాజ్యా భటా య ఇతి సంతత మామనంతి -9 |
| లక్ష్మీపతే మధురిపో పురుషోత్తమాద్య<br>శ్రీకంఠ దిగ్వసన శాంత పినాకపాణే<br>ఆనందకంద ధరణీధర పద్మనాభ<br>త్యాజ్యా భటా య ఇతి సంతత మామనంతి -5 | స్థాణో త్రిలోచన పినాకధర స్మరారే<br>కృష్ణానిరుద్ధ కమలాకర కల్మషారే<br>విశ్వేశ్వర త్రిపథగార్ద్రజటాకలాప<br>త్యాజ్యా భటా య ఇతి సంతత మామనంతి -10 |

అష్టోత్తరాధికశతేన సుచారునామ్నాం సందర్భితాం లలితరత్న కదంబకేన

సన్నాయకాం దృఢగుణాం నిజకంఠగాంయః కుర్యాదిమాం స్రజమహో స యమం న పశ్యేత్

శ్రీస్కందపురాణే కాశీఖండే ధర్మరాజవిరచితం హరిహరాష్టోత్తర శతనామస్తోత్రమ్

**(ఋషిపీఠం సమర్పణ)**

# శ్రీనాథమహాకవి విరచిత హరిహరస్తోత్రమ్

కం. హరినామ కీర్తనంబును
హరనామజపంబు నెవ్వఁడాత్మఁబఠించున్
నరక మహావేదన య
న్నరునకుఁ బ్రాపింపకుండు నయతత్త్వనిధీ!

సీ. గోవింద! భూతేశ! గోప! గంగాధర!
చాణూర మర్దన! చండికేశ!
కంసప్రణాశన! కర్పూరగౌర! గో
పీపతి! శంకర! పీతవసన!
గిరిశ! గోవర్ధనోద్ధరణ! బాలమృగాంక
వర్ణ! మాధవ! భవ! వాసుదేవ!
విషమేక్షణ! మురారి! వృషభధ్వజ! హృషీక
పతి! భూతపతి! శౌరి! ఫాలనేత్ర!........1

తే. కృష్ణ! హర! గరుడధ్వజ! కృత్తివసన!
కల్మషారి! గౌరీపతి! కమఠ! శూలి!
యనుచుఁబఠియింతురెవ్వరా ఘనులు మీకు
వందనీయులు చెనకంగవలదు వారి. ..........2

సీ. హరి! రజనీశ కళావతంస! రమేశ్వ
ర! పినాకపాణి! శ్రీరామ! భర్గ!
యనిరుద్ధ! శూలపాణి! నృసింహ! త్రిపథగా
ర్ద్రజటాకలాప! మురహర! యీశ!
రాఘవ! యురగా భరణ! పద్మనాభ! యు
గ్ర! మధుసూదన! పినాకపతి! ఆద్య
ప్రమథాధి నాథ! నారాయణ! మృత్యుంజ
య! పురుషోత్తమ! త్రిదశైకనాథ! ......3

తే.గీ. యచ్యుతా! కామశత్రవ! యబ్జపాణి!
ద్విగసన! చక్రపాణి! భూతేశ! యనుచుఁ
దలఁతురెవ్వారు వారలుత్తములు భువన
పావనాత్మకు లందరు ప్రభులు మీకు||.........4

సీ. బ్రహ్మణ్యదేవ! శర్వ! ముకుంద! విశ్వేశ్వ
ర! సనాతన! త్రిణేత్ర! రావణారి!
శ్రీకంఠ! ధర్మధురీణ! శంభువ! కమ
లాధీశ! యీశాన! యదుపతి! మృడ
ధరణీధర! హర! యంధక హర! శార్ఙ్గపా
ణి! పురారి! విష్ణువ! నీలకంఠ!
వైకుంఠ! దేవదేవ! మధురిపుఁడ! త్రిలో
చన! కైటభరిపుండ! చంద్రచూడ!........5

తే.గీ. కేశినాశ! గిరీశ! లక్ష్మీపతి! త్రిపు
రారి! వసుదేవ సూనుఁడ! త్ర్యక్ష! యనుచు
జపము చేయుదురెవ్వరవ్విపుల పుణ్యఘనులఁ గదిసి
నప్పుడ మీకుఁగల్లవచ్చు.

వ. మరియు వినుడు. శ్రీకాంత! శివ! యసురనిబర్హణ! మన్మథ రిపుఁడ! జనార్దన! ఖండపరశుఁడ! శంఖపాణి! శశిశేఖర! దామోదర! త్రిపురసూదన! యంబుధర నీల! స్థాణువ! యానంద కంద! సర్వేశ్వర! యను నీ దివ్యనామంబులు భావించు కృతార్థులు మీకు మాననీయులు సుండియని ఇవ్విధంబున నంతకుండు కింకరవర్గంబు ననుశాసించె. ఈ హరిహరనామంబుల యష్టోత్తరశతంబు విన్నను బఠించిన జనులకు నాయురారోగ్యైశ్వర్యంబులు సంభవించు.

**(ఋషిపీఠం సమర్పణ)**